# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**సంప్రదించండి : సెల్ : 99892 88546**



సంపుటి : 16 సంచిక : 024 గురువారం 30-07-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## భద్రాచలంలో కాసం ఫ్యాషన్స్ ఎగ్జిబిషన్ ఘన ప్రారంభం




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్రంలో నాణ్య మైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన కాసం ఫ్యాషన్స్ మాల్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశాలలో 29 శాఖలతో విస్తరించింద న్నారు.ఈ క్రమం లో భద్రా చలంలో ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి యాంకర్ రష్మీ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సంతోషంగా మమేకమయ్యా రు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు రిబ్బన్ కటింగ్ అనంతరం రష్మీ మాట్లాడుతూ భద్రాచలం ప్రజలు కాసం ఫ్యాషన్స్ ఎగ్జిబిషన్ మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. కాసం ఫ్యాషన్స్ మాల్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భా నికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్‌లో మహిళలు, పురు షులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకా ర్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటు లో ఉన్నాయి. ఈ ఎగ్జిబిషన్ తో ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నా రు.ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు.

## వరంగల్‌కు కమ్యూనిటీ రేడియో లేకపోవడంపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**



వరంగల్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వ సమాచార,ప్రచార కార్యక్రమాల ద్వారా ఎంత మేర ప్రయోజనం చేకూరుతోంది? కమ్యూనిటీ రేడియో కేంద్రాలకు, ప్రజా అవగాహన కార్యక్రమాలకు ఎలాంటి సహాయం అందు తోంది? కేంద్ర సంక్షేమ పథకాల ప్రచారం కోసం వరంగల్‌లో చేపట్టిన చర్యలు ఏమిటి? అనే కీలక అంశాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో లేవనెత్తారు.గత మూడు సంవత్సరాల్లో వరంగల్ జిల్లాలో కమ్యూనిటీ రేడియో స్టేషన్లు, మీడియా అవుట్‌రీచ్ కార్యక్రమాలు, ప్రజా చైతన్య ప్రచారాలకు కేంద్రం అందించిన ఆర్థిక సహాయం, లబ్ధిదారుల వివరాలు, కేంద్ర పథకాల ప్రచారం కోసం చేపట్టిన కార్యక్రమాలపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు.ఈ మేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖితపూర్వక సమాధానమిస్తూ ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఒక్క కమ్యూనిటీ రేడియో స్టేషన్ కూడా లేదని వెల్లడించారు. అయితే దేశవ్యాప్తంగా కమ్యూనిటీ రేడియో ఉద్య మాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్న ప్పటికీ, వరంగల్‌లో మాత్రం ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అలాగే గత మూడు సంవత్స రాల్లో వరంగల్, పరిసర ప్రాంతాల్లో 17 ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించినట్లు కేంద్రం తెలిపింది. యోగా దినోత్సవం, స్వచ్ఛ భారత్ అభియాన్, ఆజాదీ కా అమృత్ మహో త్సవ్, ఓటరు అవగాహన కార్యక్రమాలు, నషా ముక్త్ భారత్, పోషణ్ మాహ్ తదితర అంశాలపై ప్రచార కార్యక్రమా లు చేపట్టినట్లు వివరించింది.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లా డుతూ,"వరంగల్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల సమా చారం మరింత విస్తృ తంగా చేరాల్సిన అవసరం ఉంద న్నారు.జిల్లాలో కమ్యూని టీ రేడియో వంటి ప్రజా సమా చార వేదికలు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని తెలిపారు. వరంగల్‌కు రావాల్సిన అవకాశాలు, కేంద్ర మద్దతు, సంస్థలను సాధించేం దుకు పార్లమెంట్‌లో నిరంతరం ప్రశ్నిస్తాన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించిన ప్రతి అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం,వరంగల్‌కు తగిన ప్రాధాన్యం కల్పించడమే తన లక్ష్యమని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నాయి.

## కొండగట్టు ఆంజనేయ స్వామి గిరిప్రదక్షిణలో పాల్గొన్న మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఎస్పీ..

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టు జగిత్యాల**



గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లికొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలోలి నిర్వహించిన గిరిప్రదక్షిణలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి లిలిపొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లిలిఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే లిలిమేడిపల్లి సత్యంలి జిల్లా కలెక్టర్ లిబి. సత్యప్రసాద్‌లి ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులతో కలిసి ప్రజాప్రతినిధులు గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం కోసం ప్రార్థించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

కొండగట్టు ఆంజనేయ స్వామి మహిమ అపారమని, ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణలో పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా కొండగట్టు గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు కల్పించిందన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోని అత్యంత పవిత్రమైన ఆంజనేయ క్షేత్రాల్లో కొండగట్టు ఒకటని అన్నారు. భక్తుల విశ్వాసానికి నిలయమైన ఈ క్షేత్రానికి ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేస్తోందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రకృతి అనుకూలించి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిగా భక్తులు పాల్గొనడం వారి అపారమైన భక్తికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గురు వ్యాస పౌర్ణమి గిరిప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. వర్ష పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేశారని, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కల్పించినట్లు వెల్లడించారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని తెలిపారు. ఈ ప్రదక్షిణలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పూజరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందచేసిన సిపి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ చేతుల మీదుగా ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును బుధవారం సీపీ కార్యాలయంలో అంద జేశారు.రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలను అందిస్తున్న హోంగార్డ్స్ ఆకస్మికంగా గాని లేదా ప్రమాదాల్లో మరణిస్తే సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, మరణిం చిన హోంగార్డ్స్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందులో భాగం గా దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మి కంగా మరణించిన పి. శ్రీనివాస్ రెడ్డి భార్యకు పోలీస్ కమిషనర్ ఆర్థిక చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్,హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**



నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ లో బుధవారం రోజున లయోలా స్కూల్ గ్రౌండ్ నందు నిరుపేద విద్యార్థులకు సుమారు 300 సైకిళ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పోతంగల్ మండలంలోని కారేగాం జడ్పీహెచ్ఎస్ స్కూల్, లో ఉన్నటువంటి నిరుపేద విద్యార్థులకు రోటరీ ట్రస్ట్ ఆఫ్ మొహీనబాద్, నిజామాబాద్, బోధన్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమ ంలో పోతంగల్ మండల విద్యాశాఖ అధికారి సాయిలు మాట్లాడుతూ రోటరీ ట్రస్ట్ మొయినాబాద్, నిజామాబాద్, బోధన్ వారు నిరుపేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు చేసినం దుకు ఉపాధ్యా యులు విద్యార్థుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శివనగర్ సత్యసాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలోని శివనగర్ లో గల శ్రీ సత్యసాయి మందిరంలో బుధవారం రోజున గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి, సత్య సాయి మందిరంలో హోమం, భజన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి మందిరం సీనియర్ భక్తులు సుమతి నాయుడు, సిహెచ్ రాజేశ్వర్ రావు సుంకర సుజాత దేవి మహిళా సేవాదళ్ బొడ్ల సువర్ణ జిల్లా యూత్ కోఆర్డినేటర్ ఇండ్ల రవి శంకర్ విద్యాధర్ రజనీకా సుంకర సుధాకర్ తదితర భక్తులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వరంగల్ ఫోర్ట్ రోడ్ లోని సాయిబాబా మందిరంలో ఈరోజు ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి భక్తులు ఉదయం నుండి సాయిబాబాను దర్శించుకున్నారు అనంతరం మధ్యాహ్నము మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించారు.

## మానసిక దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరము : డాక్టర్ అనితా రెడ్డి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**



గురు పూర్ణిమ వేడుకలు పురస్కరించుకుని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ, శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ట్రస్ట్ సహకారంతో డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హనుమ కొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ మానసిక దివ్యాంగులకు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసర మైన వైద్య సూచనలు అందజేసి మందు లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమా నికి అనురాగ్ సొసైటీ మరియు వరల్డ్ వైజ్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సంస్థల నేషనల్ వైస్ చైర్మన్, ఎడ్వైజర్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించా రు.

ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ మానసిక దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవ అన్నారు, ప్రత్యేక అవసరాలున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చేయించుకోవాలని,ఉచిత వైద్య శిబిరాలను వినియో గించు కోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, కెమిస్ట్ రవి, ఆశ్రమ నిర్వాహకు లు సుచరిత వసుధ , హరిత, భార్గవి,రాఘవ తదితరులు పాల్గొన్నారు అనంతరం అభిరామ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన గురు పూర్ణిమ వేడుక లలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు.

## విశ్వ శాంతి కొరకు మహా గాయత్రి యజ్ఞం..

**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్**




ఆషాడ మాస గురు పౌర్ణమి సందర్భంగా జగిత్యాల లోని గాయత్రి జ్ఞాన మందిరంలో గాయత్రీ యజ్ఞం మృత్యుం జయ హోమం. కొమరవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో కాసం అశోక్, కనపర్తి నాగభూషణం హోమం బుధవారం నిర్వహించారు. యజ్ఞకర్తలుగా ఇల్లందుల పురుషోత్తం దంపతులు, దుర్శెట్టి కిరణ్ కుమార్ దంపతులు హోమం చేయగా కార్యకర్తలు కనికరం లచ్చన్న, లక్ష్మీపురం శంకర్, అశోక్ గుప్తా దంప తులు, నాగభూషణం దంప తులు, పోచ మల్ల సంపత్, మందులోజు భాస్కర్, కొమురవెల్లి లక్ష్మి, పొట్ట బత్తిని శంకర్ దంపతులు బొందుకూరి శ్రీనివాస్తో పాటు భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదుపరి అన్నప్రసాద వితరణ గాయత్రి గురువులకు గురుపూజ సన్మాన కార్యక్రమం జరిగినదని అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# కమిషనర్ పై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు..



**డి ఆర్ స్వామి ప్రత్యక సాక్షి రామకృష్ణాపూర్**

క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణపై చైర్ పర్సన్ భర్త డాక్టర్ రాజా రమేష్, రామిడి కుమార్ అసభ్యకర పదజాలంతో మాట్లాడిన మాటలను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ చైర్ పర్సన్ భర్త డాక్టర్ రాజా రమేష్ ప్రభుత్వ అధికారులపై బాధ్యత రహితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆనాడు పోలీసుల మీద దాడి మరువక ముందే ఇవ్వాళ ప్రభుత్వ అధికారులపై బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే కమిషనర్ మురళి కృష్ణ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అధికార్లను బెదిరించి పనులు చేసుకుందాం అని చూస్తే ఊరుకునేది లేదని చట్టం తన పని తాను చేస్తుందని అధికారులను బెదిరించడం మానుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించేవాడే గురువు : మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ఈ పవిత్రమైన గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం దుండిగల్ లోని ఆశ్రమంలో పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ సుందర చైతన్య నంద స్వామి వారిని మెట్ పల్లిహౌహౌమున్సిపల్ చైర్మన్హౌ లింబాద్రి దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా స్వామి వారికి భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి శాలువాతో సత్కరించి వారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఆ గురుదేవుని ఆశీస్సులుహౌహౌతెలంగాణ రాష్ట్ర ప్రజలపైహౌహౌఎల్లప్పుడూ ఉండాలనిహౌపార్థించారు అత్యున్నత స్థానం గురువుకే దక్కింది తల్లిదండ్రులు మనకు జన్మనిస్తేహౌహౌగురువు జీవితానికి దిశానిర్దేశం చేస్తాడుహౌహౌఅజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించేవాడే గురువుహౌహౌఅందుకే గురువును సాక్షాత్తు త్రిమూర్తుల స్వరూపంగా భావిస్తారు అలాంటి గురువులను స్మరించుకుని కృతజ్ఞతలు తెలియజేసే మహత్తర పర్వదినమే గురుపూర్ణిమ అన్నారు మెట్ పల్లిహౌహౌమున్సిపల్ చైర్మన్హౌ మైలారపు లింబాద్రి.

# కమిషనర్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు..



**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ దళిత మహిళ అయినా చైర్ పర్సన్ వార్డ్ కౌన్సిలర్ ను ఉద్దేశపూర్వకంగా కుల వివక్షతో భౌతికంగా దాడికి దిగిరాని మున్సిపల్ కమిషనర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని నిలదీస్తే కమిషనర్ సమాచారం ఇచ్చేది లేదని కుల వివక్షతో మాట్లాడుతున్నాడని కమిషనర్ పై చర్య తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజ రమేష్ రామిడి కుమార్ సత్తయ్య సతీష్ లక్ష్మీకాంత్ శివ రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాక్‌లను ఎలాంటి షరతులు లేకుండా సింగరేణికే కేటాయించాలి : హెచ్‌ఎంఎస్ నేత సిద్ధంశెట్టి సాజన్..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి కార్మికుల అన్‌ఫిట్ విషయంలో ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం మానవతా దృక్పథంతో ఆలోచించాలని 2025--26 ఆర్థిక సంవత్సరం లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలినికొత్తగా గుర్తించిన అన్ని బొగ్గు బ్లాక్‌లను ఎలాంటి షరతులు లేకుండా సింగరేణికే కేటాయించాలని

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్‌ఎంఎస్ నేత సిద్ధంశెట్టి సాజన్ అన్నారు. కార్మికుల అన్‌ఫిట్ విషయంలో మానవతా దృక్పథం అవసరంని హెచ్‌ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన బాయిబాట కార్యక్రమంలో ఇచ్చిన నిరవధిక నిరాహార దీక్ష అల్టిమేటం కారణంగానే సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించిందని సాజన్ అన్నారు. అయితే మెడికల్ బోర్డుకు హాజరైన కార్మికుల విషయంలో యాజమాన్యం మరింత మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

కాశీపేట-1 గనికి చెందిన వెంకటేశ్వర్లు అనే కార్మికుడు తన కాలును పూర్తిగా కోల్పోయినప్పటికీ ఆయనను ఫిట్‌గా ప్రకటించి, అండర్‌గ్రౌండ్ విధులకు బదులుగా సర్ఫేస్‌లో విధులు నిర్వహించాలని సూచించడం ఇలాంటి తీవ్ర శారీరక వైకల్యం ఉన్న కార్మికుడి పరిస్థితిని మానవతా కోణంలో మరోసారి పరిశీలించాలని ఆయన కోరారు. నామమాత్రంగా మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను తిరిగి విధుల్లోకి పంపడం వల్ల వారి ప్రాణాలకు, ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే పరిస్థితి ఉండకూడదన్నారు.

సింగరేణి ఉత్పత్తి, డిస్పాచ్ పెరగడంలోనే కాకుండా కార్మికుల ఉత్పాదకత గణనీయంగా పెరగడంలో కూడా సింగరేణి కార్మికుల చెమట చుక్కలు, కష్టానికి, అంకితభావానికి, నిరంతర శ్రమకు ప్రధాన పాత్ర ఉందని సాజన్ స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో 34 శాతం వాటాను కార్మికులకు అందించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన, ఈ ఏడాది కార్మికుల పెరిగిన ఉత్పాదకతను, వారి శ్రమను పరిగణనలోకి తీసుకుని గతం కంటే తక్కువ కాకుండా మరింత మెరుగైన లాభాల వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికే కేటాయించాలి మణుగూరు పీకే ఓ సి-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కోరుతున్న సమయంలో వేలం నిర్వహించడం అన్యాయమని ఆయన అంతేకాకుండా, ఈ వేలంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్‌కో సంస్థ పాల్గొనడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు. జెన్‌కో వేలంలో పాల్గొనకుండా చూడాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పడం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కో పాల్గొనకుండా చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరూ చర్చించుకుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. సింగరేణి సంస్థ కేవలం ఒక బొగ్గు కంపెనీ కాదని, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా, వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉందని సింగరేణి భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు, యాజమాన్యంపై ఉందన్నారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా హెచ్‌ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శన్, కేంద్ర కార్యదర్శి నాగనవేణి హరీష్, ఏరియా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, జాయింట్ సెక్రటరీ నీరటి కార్తీక్, హర్షవర్ధన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, శ్రావణ్, జబీర్, కోశాధికారి శ్రావణ్, కాశీపేట-1 ఫిట్ సెక్రటరీ ప్రీత్ పాల్ సింగ్ తదితరులు, పాల్గొన్నారు.

# చింతచెట్టు కూలి విద్యుత్ స్తంభం ధ్వంసం.. తప్పిన పెను ప్రమాదం..



**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మల్హర్ మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం స్తంభించింది. తాడిచర్ల, కొయ్యూరు, వల్లెంకుంట, రుద్రారం, పెద్దతూండ్ల, మల్లారం గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆరెవాగు, తీగలవాగు, బొగ్గులవాగు, మానేరు నది వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదకు తాడిచర్ల ఓసిపి కన్వేయర్ రహదారి తెగిపోవడంతో రవాణా నిలిచింది. తాడిచర్ల మేనంపల్లిలో భారీ చింతచెట్టు విద్యుత్ స్తంభంపై కూలడంతో స్తంభం విరిగిపడింది. తృటిలో పెను ప్రమాదం తప్పినప్పటికీ, తాడిచర్ల ఫీడర్ల పరిధిలో సరఫరా నిలిచిపోయి గ్రామాలు చీకట్లో ఉన్నాయి. కాగా, ఎల్నినో కరవు పరిస్థితుల తర్వాత కురిసిన ఈ వర్షాలతో చెరువులు, కుంటలు నిండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మెట్‌పల్లిలో కురిసిన భారీ వర్షం పలు ప్రాంతాలలో పర్యటించిన మున్సిపల్

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహౌపట్టణంలోబుధవారం కురిసిన వర్షాలహౌహౌకారణంగాహౌమురికి కాలువలు వరద నీటి కాలువలు మరియు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ఎక్కడా అంతరాయం కలుగకుండాహౌహౌజెసిబిహౌతో వరద నీటిని మళ్లించడం జరిగింది మెట్‌పల్లి పట్టణ 11 వార్డ్ లో ని ప్రాథమిక పాఠశాల ముంపుకు గురి కాగా జెసిబితో కాలువ లు చేసి వరద ను మళ్లించినప్పటికి ఎత్తు ప్రాంతంలో గల వరదను మోటార్ లతో బయటికి మళ్లించడం జరిగింది. బడి పిల్లలను వారి ఇళ్లకు పంపించడం జరిగింది అన్ని ప్రాంతాలలో పర్యటించి తగిన జాగ్రత్తలు తీసుకొని సిబ్బందికి తగిన సూచనలు చేయడమైనదిహౌహౌఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు మైలారపు రాంబాబు సానిటరీ జవాన్ ముజీబ్హౌమున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# గురుకుల డిగ్రీ కళాశాలలో సినారె జయంతి..



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ రూరల్)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నగునూర్ లో జరిగిన తెలుగు శాఖ ఆధ్వర్యంలో గ్రహీత జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణ రెడ్డి గారి జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఇందులో భాగంగా డాక్టర్ సి నారాయణ రెడ్డి గారి చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి మాలతి పుష్పాంజలి సమర్పించారు ఫినాలే జయంతి సందర్భంగా శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సినారెకు నాగార్జునసాగరం, కర్పూర వసంత రాయలు.. గేయ కవిత్వంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయని, మంటలు మానవుడు,భూమిక విశ్వంభర...వచన కవిత సంపుటాలను వెలువరించారని తెలియజేశారు. "విశ్వంభర" వచన కావ్యానికి ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ అవార్డు వచ్చిందని తెలిపారు. అంతేగాక" నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని" అనే పాటతో సింగిల్ కార్డు సినీ గేయ రచయితగా సినిమా రంగంలో కాలు మోపి,దాదాపు నాలుగువేలవరకు పాటలు రాశారని పేర్కొన్నారు. సినారె పరిశోధన, విమర్శ, పద్యం, గేయం, వచన కవిత్వం మొదలైన ప్రక్రియలో 80 కి పైగా రచనలు చేశారని తెలిపారు. వీరి రచనలు వివిధ భారతీయ భాషల్లోకి అనువాదమైనాయని వివరించారు. వీరి రచనల్లో మానవతావాదం,సామాజిక చైతన్యం కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. టీ. మాలతి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. పద్మజ, ఏసీఓ డా.జి. వసుమతి తెలుగు అధ్యాపకులు డా. సిహెచ్. కవిత, ఏ. రేణుక మరియు శంకరయ్య, ఈశ్వరమ్మ, సరిత ,స్వప్న తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# గాలివాన బీభత్సం.. రైస్ మిల్లుకు భారీ నష్టం

## ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని విజ్ఞప్తి

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలో కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. చిన్న బొంకూర్ పాత రోడ్డులో ఉన్న సాయి తేజ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుకు భారీ నష్టం వాటిల్లింది. బలమైన ఈదురుగాలుల ధాటికి రైస్‌మిల్లు, గోదాం షెడ్లపై ఉన్న రేకులు గాలిలోకి ఎగిరిపోగా, ఇనుప నిర్మాణాలు కూలిపోయాయి. దీంతో మిల్లులోని యంత్రాలు ధ్వంసమయ్యాయి. అలాగే గోదాంలో నిల్వ ఉంచిన వడ్లు, బియ్యం వర్షానికి పూర్తిగా తడిసి వినియోగానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో సుమారు రూ.15 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు రైస్‌మిల్లు యజమాని ఆకుల రాములు తెలిపారు. సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నష్టం వివరాలను పరిశీలించి నమోదు చేశారు. ప్రకృతి విపత్తుతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకుని తగిన నష్టపరిహారం మంజూరు చేయాలని రైస్‌మిల్లు యజమాని ఆకుల రాములు విజ్ఞప్తి చేశారు.



# నూతన ఆటో యూనియన్ హడక్ కమిటీ..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి ఆటో యూనియన్ పట్టణ కమిటీ పదకొండు మెన్ కమిటీ తో ఏర్పాటు చేసినారు. చైర్మన్ గా నేరెళ్ల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పొట్ట మధుకర్ జిల్లా అధ్యక్షులు హాజరైనారు. లెవెన్ మెన్ కమిటీ సభ్యులు చైర్మన్ తో చర్చించి ఇప్పుడు ఉన్నటువంటి ఆటో యూనియన్ మందమర్రి పట్టణ కమిటీ కాలపరిమితి ముగిసిందని హాజరైన పదకొండు మెన్ కమిటీ సభ్యుల ఏక తీర్మానంతో ప్రకటించినారు. మళ్లీ ఆటో యూనియన్ మందమర్రి ఎన్నికలు నిర్వహించే వరకు ఈ కమిటీకొనసాగుతుందని ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసమై పూర్తి బాధ్యత పదకొండు మంది కమిటీ సభ్యులు ఆపధర్మ కమిటీ అధ్యక్షులు మొయ్య రాంబాబు ఉంటారని వారు తెలియజేశారు. మళ్ళీ ఎన్నికలు నిర్వహించే పూర్తి భాధ్యత పదకొండు మంది కమిటీ సభ్యులదే ఉట్టుందని వారు తెలియజేశారు. బేసజాలకు పోకుండా ఆటో కార్మికుల ఐక్యత కోసం హక్కుల సాధన కోసం విభేదాలు లేకుండా నాయకులందరూ కలిసి పని చేయాలని అందరం ఐక్యంగా ఉంటే ఎంత పెద్ద సమస్య అయినా పరిష్కరించవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలోమందమర్రి ఆటో యూనియన్ కమిటీ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ రెడ్డి సతీష్ సూరం శ్రీనివాస్ బుక్కల సంతోష్ పంబాల శ్రీనివాస్ మాదాసు లింగమూర్తి, చొప్పరి లచ్చన్న బొల్లం రమేష్ బొట్ల స్వామిలు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వాన..



**యస్వి రమణ ప్రత్యేక్ష సాక్షి జగిత్యాల**

వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ 6 వార్డ్ గోవిందపల్లి వాగు నుంచి ప్రవహిస్తున్న వాగు రాకపోకలకు అంత రాయమము వర్షప్రభవిత ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు పట్టణంలోని మునిసిపల్ ఆధ్వర్యంలో 24ఐ7 మాన్సూన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. హెల్ప్ డెస్క్ నంబర్: 7330 65 3331

వర్షాల కారణంగా ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే పట్టణ ప్రజలు వెంటనే మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఫిర్యాదు నమోదు చేయగలరు అని అధికారులు తెలిపారు.

# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?

మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్‌ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా–లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా



ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నీషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?

## అనేక వ్యాధులు నయమవుతాయి..!





ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

రోగ నిరోధక వ్యవస్థకు..: తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. ఈ విధంగా తయారు చేసిన తిప్పతీగ మిశ్రమాన్ని తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల అనేక ఔషధ గుణాలు లభిస్తాయి. అనేక రోగాలను తగ్గించుకోవచ్చు. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎలాంటి రోగం అయినా సరే తగ్గిపోతుంది.

కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..: తిప్పతీగ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్యతో బాధపడుతున్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తాగితే ఫలితం ఉంటుంది. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. అలాగే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

డయాబెటిస్ అదుపులో..: తిప్పతీగలో షుగర్‌ను తగ్గించే గుణాలు ఉంటాయి. అలాగే ఈ మిశ్రమంలో కలిపిన అన్ని పదార్థాలు కూడా షుగర్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ సేవిస్తుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తిప్పతీగ, పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే మొటిమలు, వాపులు తగ్గుతాయి. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తుంది. చర్మం మృదువుగా కూడా ఉంటుంది. ఈ మిశ్రమం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మీరు ఏదైనా వ్యాధికి మందులను వాడుతుంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి దీన్ని వాడడం ఉత్తమం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

# వ్యర్థం కాదు.. బలం!



చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!.%శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి. మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పాదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 – 30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది. తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

# అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.


# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే



ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%ొా%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి.

ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

# సోప్ నెయిల్స్ చూశారా?!



నో మేకప్ లుక్ ఇప్పుడు ట్రెండింగ్. ఇంతకు మునుపులా లేయర్లు లేయర్లు మేకప్ వేసుకుని హీరోయిన్‌లా కనిపించాలన్న ట్రెండు పోయి, హీరోయిన్లు కూడా మేకప్ లేకుండా కనిపించాలనుకునే రోజులు వచ్చాయి. మనిషి ఎంత నేచురల్‌గా కనిపిస్తే అంత అందం అన్నట్టు భావిస్తున్నారిప్పుడు. గోళ్ల విషయంలోనూ అచ్చం అదే పోకడ వచ్చింది. 'సోప్ నెయిల్స్' ఫ్యాషన్ మనకు ఆ విషయాన్నే చెబుతుంది. చూడగానే లేత గులాబీ రంగులో, తెల్లగా, ఆరోగ్యంగా, అప్పుడే మెనిక్యూర్ చేసిన గోళ్లలా శుభ్రంగా కనిపించడం వీటి ప్రత్యేకత. ఇందుకోసం లేత రంగుల్లో (న్యూడ్ షేడ్స్) ఉండే మ్యాటీ ఫినిష్ గోళ్ల రంగుల్ని ఎంచుకుంటున్నారు. పైన గాజులా కనిపించాలనుకుంటే గ్లాసీ ఫినిష్ కోట్‌కు ఓటు వేస్తున్నారు. కొంతమంది సబ్బు నురగల్ని పోలినట్టు లైట్‌గా కోట్‌ను వేస్తున్నారు. ఫేక్ నెయిల్స్ అదేనండీ ఆర్టిఫీషియల్ గోళ్లు పెట్టుకున్నా వాటిని ఇలాగే సింపుల్‌గా కనిపించేలా ముస్తాబు చేస్తున్నారు. ఫ్యాషన్ లేదా సింపుల్ లుక్ ఏదైనా అప్పుడే స్నానం చేసినట్టు శుభ్రంగా కనిపించే ఈ గోళ్లు చక్కగా సరిపోతాయి. ఆరోగ్యమే అసలైన అందం మరి అంటున్నాయన్న మాట ఈ ట్రెండింగ్ సోప్ నెయిల్స్!

# 'బరువెక్కుతున్న' భారత్



భారత్ ఊబకాయుల నిలయంగా మారుతున్నదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశంలో 45 కోట్ల మంది ఊబకాయులు ఉంటారని అంచనా వేసింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా వయోజనులు ఊబకాయం బారినపడతారని తేల్చింది. 2021లో చైనా తర్వాత భారత్‌లోనే స్థూలకాయులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. పిండి పదార్థాలు, తీపి పదార్థాలను తినడం తగ్గించి, ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోకపోతే యువత, పిల్లలు స్థూలకాయం బారిన పడే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరించింది.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ కోసం వన్య ప్రాణులను కాపాడుకోవడం అత్యంత అవసరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూ పార్కులో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పులుల దినోత్స వం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి ముకుంద రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పులి వన్య ప్రాణుల్లో అత్యంత కీలకమైన జాతి అని,అడవుల పర్యావ రణ సమతుల్యతను కాపాడ డంలో పులుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఒక ప్పుడు పులుల వేట విస్తృతం గా జరిగేదని, అటవీశాఖ చేపట్టిన కఠిన చర్యలతో అక్రమ వేట గణనీయంగా తగ్గి, దేశంలో పులుల సంఖ్య క్రమం గా పెరుగుతోందని తెలిపారు.

దేశంలో చిరుతల సంఖ్య తగ్గిపోవడంతో వాటిని ఇతర ఖండాల నుంచి తీసుకొస్తున్నా రని పేర్కొన్నారు.తెలంగాణ లోని కవ్వాల్ పులుల అభయా రణ్యంలో ప్రస్తుతం ఒక్క పులి కూడా లేకపోవడం ఆందోళనక రమని,అదే సమయంలో సమీపంలోని మహారాష్ట్ర తడోబా అభయా రణ్యంలో పులుల సంఖ్య గణనీయంగా ఉందని తెలిపారు. అడవులు, వన్య ప్రాణులు అంతరించిపో కుండా కాపాడు కోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు ముఖ్యంగా విద్యార్థులు ప్రకృతి, వన్యప్రా ణుల సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని,వాటి పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాల ని పిలుపునిచ్చారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని నిరంతరం కాంక్షిస్తూ పనిచేస్తున్న.. ఎమ్మెల్యే నాయిని విమర్శిస్తే సహించేది లేదు..

## వరంగల్ వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్... ఇస్మాయిల్



**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పదేళ్లు అధికారంలో ఉండి ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన.. బిఆర్ఎస్ మైనార్టీ నేతలు,మా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని, వరంగల్ వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ ఇస్మాయిల్, ఉద్యమకారిణి రహీమున్నీసా బేగం హెచ్చరించారు.హనుమ కొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్, ఉ ద్యమకారిణి రహీమున్నీసా బేగం మాట్లాడుతూ,గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం చెప్పుకోదగ్గ చర్యలు చేపట్టలేదని విమర్శిం చారు.అధికారంలో ఉ న్నప్పుడు ముస్లింల సమస్యలను పట్టిం చుకోని వారు, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీల పేరును వినియోగి స్తున్నారని ఆరోపించారు.ప్రస్తు త ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లింల ఖబ్రస్తాన్ కోసం మూడు ఎకరాల భూమిని, క్రైస్తవుల శ్మశానవాటిక కోసం మరో మూడు ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. కేవలం భూమి కేటాయించడమే కాకుండా,ఆ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి రహదారి, ప్రహరీ గోడ, గేటు వంటి సౌకర్యాలతో అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వెల్లడించారు.అలాగే ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చినా అమలు చేయలేదని ఇస్మాయిల్ విమర్శించారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తోందని, మైనారిటీల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నా రని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అవసరాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపిం చారు.షాదీఖానా కోసం భూమి కోరినప్పటికీ సరైన స్పందన లభించలేదని,గతంలో కేటా యించిన స్థలాన్ని కూడా రద్దు చేశారని అన్నారు.

అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత షాదీఖానా నిర్మాణం కోసం భూమిని కేటాయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.మైనారిటీ నాయ కులు మాట్లాడుతూ, సర్వే నంబర్ 579లో 25 గుంటల స్థలాన్ని షాదీఖానా కోసం కేటాయించిన సమయంలో, ఆ స్థలం అనుకూలంగా లేదని అప్పటి మైనారిటీ సంక్షేమ అధికారి మరో స్థలాన్ని కేటాయించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ ఆ కేటాయింపును రద్దు చేశారని తెలిపారు. అనంతరం ఈ విషయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి,సంబంధిత అధికారు లతో మాట్లాడి రద్దు చేసిన స్థలాన్ని తిరిగి పునరుద్ధరింప జేసి,దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయించారని వెల్లడిం చారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎమ్మెల్యే మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపారని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు.బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్న మని,వాస్తవానికి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీసు కుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని నాయకులు తెలిపారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉ ందని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, డివిజన్ అధ్యక్షులు జాఫర్, నాయకులు గౌస్ పాషా,జుబేదా బేగం, ఆయేషా. ఎండి సత్తార్, హనుమకొండ చిరు వ్యాపార స్తులు సంఘం చైర్మన్ ఎండి. ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా సాయినగర్ సాయిబాబా మందిరంలో మహా అన్నదానం..




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమ కొండ సాయినగర్‌లోని శ్రీ షిర్డీ సాయి సేవా సమాజ్ ఆధ్వర్యం లో జూలై 29న మహా అన్న దాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు,సాయి సేవా సమాజ్ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎస్సార్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ తుంగ తుర్తి శేషగిరిరావు --వరలక్ష్మి దంపతులు,సాయి నిఖిత, సాయి మాన్విత, మౌర్య శశాంక్ తదితరుల సహకారం తో మహా అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సాయి బాబా భక్తులకు అన్నప్రసా దాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ షిర్డీ సాయి సేవా సమాజ్ సభ్యులు, సాయినగర్, హనుమకొండ మాట్లాడుతూ, గురుపౌర్ణమి పర్వదినాన అన్నదానం చేయడం ద్వారా సాయిబాబా సేవలో భాగస్వా ములు కావడం ఎంతో సంతో షంగా ఉ ందన్నారు. అన్నదానం మహాదానం" అనే స్ఫూర్తితో నిర్వహిం చిన ఈ కార్యక్రమం లో భక్తులకు సేవ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. శ్రీ సాయినాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యా లతో,సుఖసంతోషాలతో, శాంతి,సౌభాగ్యాలతో జీవించా లని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిం చిన దాతలు, భక్తులు, సేవా సమాజ్ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు.

# హనుమకొండ డిసిసి మీడియా & కమ్యూనికేషన్ కమిటీ ఏర్పాటు..

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హన్మకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యక్రమాలను, సమాచారాన్ని మీడియాకు సమర్థవంతంగా చేరవేయ డానికి మరియు ప్రెస్ రిలేషన్స్ ను బలోపేతం చేయడానికి నూతనంగా "హన్మకొండ డిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ" ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు.

ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రచార బాధ్యతలను, ప్రెస్ మీట్లను మరియు అధికారిక సమాచార మార్పిడిని పర్య వేక్షిస్తుందని ఆయన పేర్కొ న్నారు.నూతన కమిటీ సభ్యుల వివరాలు వివరించారు.

చైర్మన్గా..మార్క విజయ్ కుమార్, కన్వీనర్..ఎండి. అజీజ్ ఖాన్...సభ్యులుగా... పులి ప్రియాంక,గుంటి స్వప్న, కూర వెంకటేశ్వర్లు,జక్కుల రవి యాదవ్,ఎండి. అంకూస్,రాయ పురం సాంబయ్య,రహీమున్నీ సా బేగం,పెరుమాండ్ల రామ కృష్ణ బైరబోయిన రమేష్, ఎండి. నెహాల్, మర్రి ప్రభాకర్, అచ్చ వర్ష యూత్ కాంగ్రెస్, రోషన్ యూత్ కాంగ్రెస్... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకా ఎలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఈ కమిటీ బాధ్యతాయుతంగా పని చేస్తుందని, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు.


# బిజెపి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం..




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంచిర్యాల బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మందమర్రి మండలంలో దుబ్బపల్లి సత్యనారాయణ స్వామి దేవాలయం ఆవరణలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువులు ఊట్ల వెంకట శాస్త్రి మిట్టపల్లి సత్యనారాయణ శాస్త్రి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దీక్షితులు కు గురు వందనం చేసి గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్ మాజీ ఉపసర్పంచ్ దరవేని రవికుమార్ మిట్టపల్లి ప్రదీప్ ఎలగందుల సత్యం సాయి తేజ తదితరులు, పాల్గొన్నారు.

# శాకాంబరుడిగా రుద్రేశ్వరుడు..

**సాయి ప్రత్యక్ష సాక్షి...వరంగల్ బ్యూరో చీఫ్**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి గురు పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం ప్రాతక్కాల నిత్య హన్నిక కార్యక్రమాలు నిర్వర్తిం చి రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం. అనంతరం గ్రామాల నుండి కొంత మంది రైతులు సమర్పిం చిన కూరగాయలు,బీర, టమాట ఆలు మునక్కాయ సొరకాయ వంకాయ దొండ కాయ మిర్చి కొత్తిమీర పుదీనా కరివేపాకు పుదీనా గుమ్మడి కాయ క్యారెట్ దోసకాయ గోరుచిక్కుడుకాయ బిన్నీసు ప్రకృతి సహజమైన. కూ రగాయలు తమ పెరట్లో పండించిన వస్తువులను తీసుకువచ్చి క్వింటాల్ కూరగా యలు సమర్పించడం వలన వాటిని రుద్రేశ్వర స్వామికి దండల రూపంలో అలంకరిం చడం జరిగినది. శాకంబరునిగా అలంకరించి పంచసూక్తము లతో పూజలు నిర్వహించడం జరిగినది వర్షాలు ప్రారంభం అయినందున నాగల్లుబట్టి దుక్కి దున్నే సమయం వచ్చి నందున ఆ పరమేశ్వరుని ప్రీతికరంగా పంచభూతా త్మకుడైన పరమేశ్వరుడు మేఘాలను వర్షిస్తున్నందున స్వామి వారికి కృతజ్ఞతగా రైతులు సమర్పించిన కూరగాయలతో పూజించడం జరిగినది. వర్షం పడుతున్న భక్తులు దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం జరిగినది ప్రకృతి పరవశిస్తున్నందున మేఘాలు వర్షిస్తున్నందున రైతుల కళ్ళల్లో ఆనందాలు కనబడ్డాయి భక్తులందరికీ ప్రసాద పంపిణీ చేయడం జరిగినది. ఈరోజు పూజా కార్యక్రమంలో దేవాదాయ శాఖ మాజీ కమిషనర్ అనిల్ కుమార్ సతీమణి పద్మజ వరంగల్ వాసి సంగీత కళాకారి ని మరియు విద్యాశాఖ అధికా రులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ వేద పండితులు మణికంఠ శర్మ ప్రణవ్ శ్రవణ్ రుద్రేశ్వర సేవా సమితి సభ్యులు శ్రీనివాస్ జ్యోతి ఆంజనేయులు భువనగిరి మాధవరావు వంశీ తదితరులు కూరగాయలు సమర్పించిన వారిలో ఉన్నారు దేవాలయం లో ఆధ్యాత్మిక భావం విరాజి ల్లింది భక్తులంతా కూడా శివ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ స్వామి వారిని దర్శించుకు న్నారు. ఆలయ ఈవో అనిల్ కుమార్ ఏర్పాటను పర్యవేక్షించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి..



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలం రాంబద్రునిపల్లె గ్రామంలోని శ్రీ సాయిబాబా స్వామివారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ లభించాలని, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. గురువుల మహిమను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు కడారి తిరుపతి గారు మరియు ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# తాడిచర్ల ఓసీపీ-1లో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి..




**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల జెన్కో ఓపెన్ కాస్ట్-1 గనిలో బొగ్గు ఉ త్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మైన్ పరిధిలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ వర్షాల వల్ల దాదాపు 18 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు, 2 లక్షల 40 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు పనులకు ఆటంకం కలిగిందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి మరియు మైన్ మేనేజర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గనిలో చేరిన నీటిని భారీ మోటార్ల ద్వారా బయటకు పంపుతున్నామని, వర్షం తగ్గిన వెంటనే పనులను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని వారు పేర్కొన్నారు.

# ఎస్ఐగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ వెంకటేశ్వర్లు..



**యస్వి రమణ ప్రత్యక్షసాక్షి జగిత్యాల**

జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీ వెంకటేశ్వర్లుకు ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంచాలని సూచించారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com